




# ఎపిపిఎస్‌సి గ్రూప్-4, పేపర్-2


# సెక్రటేరియల్ ఎబిలిటీస్ - 1989


**సూచన: ప్రశ్న 1 నుండి 20 వరకు ప్రశ్నగుర్తు స్థానంలో వచ్చే సమాధానాలను ఎంపిక చేయండి .**



1.  ?


   1.   2. 



   3.   **4.** 



2.  ?

   1. A  2. 

   3   4. 


3.  **?**


   1.   2. 


   3.   4. 





4. | O | X | () | ? |


   **1.** ( )  **2.** < >  **3.** ><  **4.** )(





5 

   **1.**   **2.**   **3.**   **4.** 

**6.** 

   **1.**   **2.**   **3.**   **4.** 

**7.** 

   **1.**   **2.**   **3.**   **4.** 

**8.** | Δ | ▷ | N | **?** |

   **1.** ◁  **2. M**  **3. Z**  **4** 

9. ఈ క్రింది వాటిలో ఖచ్చితంగా 'స్క్వేర్' ఏది ?
   1.7799  2. 7766  3.7755  4.7744
10. 45 అంకె 150 లో ఎంత శాతం ?
   1. 33.5  2. 45  3. 30  4. వీటిలో ఏది కాదు
11. (x,y,z) దీనితో ఎన్ని సబ్ సెట్స్‌ను చేయవచ్చు ?
   1. 7  2. 9  3. 8  4. 3
12. క్రింది ఇచ్చిన లెక్క యొక్క సరైన జవాబును కనుగొనండి?
   అసలు ధర - రూ 200/-  తొలి డిస్కౌంట్ - 30%
   తదుపరి డిస్కౌంట్ - 20%  నికరంగా లభించే ధర ?
   1. 100  2. 112  3. 150  4. 140
13. వీటిలో భిన్నమైనది ఏది ?
   1. చేయి  2. కాలు  3. ముక్కు  4. గుండె
14. వీటిలో భిన్నమైనది ఏది ?
   1. నీరు  2. ఆయిల్ 3. బొగ్గు  4. వంటగ్యాస్
15. క్రింది అక్షరాల తరువాత వచ్చేది?
   h g f e d c d
   1. i  2. a  3. j  4. c
16. a c e g i k m
   1. i  2. P  3. O  4. n
17. క్రింది వాటిలో స్పెలింగ్ రీత్యా ఏది కరెక్ట్ ?
   1. BUZINESS  2.BUSINESS
   3. BUSENESS  4. BESENESS

18. $10\frac{3}{4} + 21\frac{1}{4} + 38\frac{1}{2} + 17\frac{3}{4} = ?$

**1.** $78\frac{1}{4}$ **2.** $86\frac{3}{4}$ **3.** $88\frac{1}{4}$ **4.** $78\frac{1}{4}$

19. 0.000526 x 27 = ?
1. 14202 2. 14.202
3. 1.4202 4. 0.014202

20. ? ÷ 5 = 12
1. 7 2. 10 3. 6 4. 8

**సూచన**:– 21–33 ప్రశ్నలకు సరైన సమాధానాలు వ్రాయండి. క్రింది ఇచ్చిన వ్యాఖ్యానికి సరైన జవాబు ఎంపిక చేయండి.

21. మద్యపానం వాంఛనీయం కాదు. ఎందువల్లనంటే ?
1. వైన్ అత్యంత ఖరీదైనది.
2. తాగితే వ్యక్తి ఆగ్రహోదగ్రుడవుతాడు.
3. మద్యపానాన్ని సేవించిన వ్యక్తి నియంత్రణ తప్పి పెక్కు సామజిక సమస్యలకు కారణమవుతాడు.
4.సమాజం తాగిన వ్యక్తిని ద్వేషిస్తుంది.

22. మోహన్ మహేష్ కంటే వేగంగా పరుగెడతాడు. మహేష్ మురళీ కంటే వేగంగా పరుగెతగలడు. కాబట్టి.
1. మోహన్ మురళి కంటే వేగంగా పరుగెత్తగలడు.
2. మురళీ మోహన్ కంటే వేగంగా పరుగెత్తగలడు.
3. మహేష్ అందరికంటే వేగంగా పరుగెత్తగలడు.
4. ఇవేవీ నిజం కాదు.

23. ఒక చెట్టు పై 30 పక్షులు ఉన్నాయి. ఒక వేటగాడు వాటిలో రెంటిని తుపాకీతో పేల్చితే ఇంకా చెట్టుపై ఎన్ని ఉంటాయి.
1. 28 ఉంటాయి 2. ఏమీ ఉండవు
3. 30 ఉంటాయి 4. వీటిలో ఏదీ కాదు.

24. 20 మంది మనుషులు 60 రోజులు పనిచేసి 40 గుంటలు తవ్వగలరు. 10మంది మనుషులు 20 గుంటలను ఎన్ని రోజులలో తవ్వగలరు.
1. 30 రోజులు 2. 60 రోజులు
3. 75 రోజులు 4. 90 రోజులు

25. ఆకాశం నీలంగా ఉంటుంది. ఎందుకంటే ?
1. కాంతి పుంజాల ఛేదనం, దూళీ కణాల వ్యాప్తి
2. సముద్రపు నీటి రంగువల్ల
3. గాలిలోని వివిధ వాయువుల సమ్మిశ్రమం
4. వీటిలో ఏది కాదు.

26. క్రింది వరుసలో ఒక నెంబరు తప్పు ?
1. 4 2. 10 3. 16 4. 18

27. ఒక కుటుంబంలో మోహన్ అతని భార్య నలుగురు కొడుకులున్నారు. వారిలో ఒకరు బ్రహ్మచారి. మరొకరి పిల్లలు లేరు. మిగతా ఇద్దరికి ఇద్దరు చొప్పున పిల్లలున్నారు. మొత్తం ఆ కుటుంబంలో సభ్యులెంతమంది ?
1. 13 2. 12 3. 6 4. 10

28. దక్షిణానికి నైరుతి అలానే పశ్చిమానికి ?
1. ఈశాన్యం 2. వాయువ్యం
3. ఆగ్నేయం 4. నైరుతి

29. రమేష్ కృష్ణ కంటే చిన్నవాడు. రఘు రమేష్ కంటే చిన్నవాడు కాబట్టి ?
1. కృష్ణ, రఘు కంటే పెద్దవాడు.
2. రఘు, కృష్ణ కంటే పెద్దవాడు.
3. కృష్ణ, రఘు సమవయస్కులు
4. వీటిలో ఏదీ కరెక్ట్ కాదు.

30. 7 దుస్తులు ఆరడానికి $2\frac{1}{2}$ గంటలు పడుతోంది. అదే 14 దుస్తులు ఆరడానికి ఎంత సేపు పడుతుంది.?
1. 5 గంటలు **2.** $2\frac{1}{2}$ గంటలు
3. 6 గంటలు **4.** $7\frac{1}{2}$ గంటలు

31. (A) C కంటే B పెద్దది. C కంటే X చిన్నది.
(B) C ఎప్పుడూ కూడ B కంటే పెద్దది కాదు.
ఈ రెండు స్టేట్‌మెంట్లు వాస్తవమైతే క్రిందివాటిలో ఏది కరెక్ట్
1) X ఎప్పుడూ కూడాB కంటే పెద్దది కాదు.
2) X ఎప్పుడు కూడా B కంటే చిన్నది కాదు.
3) X ఎప్పుడు కూడా C కంటే చిన్నది కాదు.
4) వీటిలో ఏది నిజం కాదు.

32. ఈ క్రింది వాటిలో భిన్నమైనది.
1. పిల్లి 2. కుక్క 3.నక్క 4. ఆవు

**సూచన**:– ప్రశ్న 33 నుంచి 36 వరకూ రెండు స్టేట్‌మెంట్లు వాటి సారాంశం ఉన్నాయి. సారాంశం ఆధారంగా దిగువ ఇచ్చిన 4 ప్రత్యామ్నాయాల్లో ఏది కరెక్టో తెలుపండి ?

33. (A) సంపదకంటే విద్య ఉత్తమమైనది.
(B) సంపద పేదరికాన్ని తొలిగిస్తుంది.
సారాంశం : విద్య పేదరికాన్ని తొలగిస్తుంది.
1. స్టేట్‌మెంట్ A సారాంశాన్ని సమర్థిస్తోంది.
2. స్టేట్‌మెంట్ B సారాంశాన్ని సమర్థిస్తోంది.
3. స్టేట్‌మెంట్ A,B లు సారాంశాన్ని సమర్థిస్తున్నాయి.
4. A గాని B గాని సారాంశాన్ని సమర్థించడం లేదు.

34. (A) అన్ని రకాల బొగ్గు ఇంధనంగా ఉపయోగపడుతుంది.
(B) కలప ఇంధనంగా ఉపయోగపడతుంది.
సారాంశం : కలప ఇంధనం
1. స్టేట్‌మెంట్ A సారాంశాన్ని సమర్థిస్తోంది.
2. స్టేట్‌మెంట్ B సారాంశాన్ని సమర్థిస్తోంది.
3. స్టేట్‌మెంట్ A,B సారాంశాన్ని సమర్థిస్తున్నాయి.
4. A గాని B గాని సారాంశాన్ని సమర్థించడం లేదు.

35. (A) ఆరోగ్యానికి నిత్య వ్యాయామం చేస్తాడు.

(B) వెంకట్ ఆరోగ్యవంతుడు.

సారాంశం . వెంకట్ నిత్యం వ్యాయామం చేస్తాడు.

1. స్టేట్‌మెంట్ A సారాంశాన్ని సమర్ధిస్తోంది.
2. స్టేట్‌మెంట్ B సారాంశాన్ని సమర్ధిస్తోంది.
3. స్టేట్‌మెంట్ A,B సారాంశాన్ని సమర్ధిస్తున్నాయి.
4. A గాని B గాని సారాంశాన్ని సమర్ధించడం లేదు.

36. (A) వేసవి కాలంలో ఉక్కపోత ఉంటుంది.

(B) ఇది వేసవి కాలం.

సారాంశం : ఇప్పుడు ఉక్కపోస్తున్నది.

1. స్టేట్‌మెంట్ A సారాంశాన్ని సమర్ధిస్తోంది.
2. స్టేట్‌మెంట్ B సారాంశాన్ని సమర్ధిస్తోంది.
3. స్టేట్‌మెంట్ A,B సారాంశాన్ని సమర్ధిస్తున్నాయి.
4. A గాని B గాని సారాంశాన్ని సమర్ధించడం లేదు.

**సూచన**: ప్రశ్న 37 నుంచి 40 వరకూ కొన్ని స్టేట్‌మెంట్లు ఇవ్వబడ్డాయి. వాటిని బట్టి క్రింద ఇచ్చిన ప్రత్యామ్నాయాల్లో సరైనదేదో గుర్తించండి.

37. సుధీర్ గ్రామం నుంచి వచ్చాడు. కాబట్టి అతడు ఈత బాగా కొట్టగలడు.

1. కొందరు గ్రామస్తులు, ప్రాంతం వారు మంచి ఈతగాళ్ళు.
2. సాధారణంగా గ్రామీణ ప్రాంతం వారు మంచి ఈతగాళ్ళు.
3. కొంత మంది గ్రామస్తులు ఈతగాళ్ళు కాదు.
4. మంచి ఈతగాళ్ళందరూ గ్రామస్తులే.

38. A అనువాడు B కంటే పొడుగరి. అయితే B అనువాడు కంటే C పొట్టి. కాబట్టి C ?

1. A అనువాడు C కంటే పొడుగరి.
2. A అనువాడు C కంటే పొట్టి.
3. A అనువాడు C తో సమాన ఎత్తు.
4. A,Cలకు సంబంధించిన సమాచారం ఇవ్వలేదు.

39. హృద్రోగులకు కొవ్వులేని ఆహారపదార్థాలు అవసరం. చేపలో కొవ్వు పదార్థం స్వల్పమని ప్రతీత. హృద్రోగులు చేపను తినాలి. ఎందువల్లనంటే?

1. తేలికగా జీర్ణమవుతుంది.
2. ఎక్కడపడితే అక్కడ లభ్యమవుతుంది.
3. పెద్దగా ఖర్చు ఉండదు.
4. కొవ్వుశాతం ఎక్కువ.

40. ధర్మల్ విద్యుత్ హైడల్ విద్యుత్ కంటే ఖరీదు. అయితే హైడల్ విద్యుత్ నమ్మదగినది. భారతదేశంలో బొగ్గు నిక్షేపాలు అపారం. అయితే వర్షాభావం ఎక్కువ. అందువల్లే భారతదేశం దేని పైన ఆధారపడాలంటే ?

1. ధర్మల్ విద్యుత్‌పై
2. హైడల్ విద్యుత్ పై
3. గాలి ద్వారా లోపించే విద్యుత్‌పై
4. వీటిలో ఏదీ కాదు.

**సూచన:-** క్రింద ఇచ్చిన గద్యభాగమును చదివి ఆ తర్వాత 41 నుంచి 50 వరకు ప్రశ్నలకు జవాబులు గుర్తించండి .

సృష్టికర్త చాలా రోజుల వరకు తాను సృష్టించిన జగత్తును పట్టించుకోలేదు. అసలు తాను సృష్టించిన విషయాన్ని విస్మరించాడు. ఒక రోజు కాకతాళీయంగా క్రిందకు చూసి నిర్ఘాంతపోయాడు. భూతలం మొత్తం మానవాళితో కిక్కిరిసి పోయి వుంది. కొత్తగా జన్మించబోచే వారి కోసం స్వల్పస్థలం మాత్రమే మిగిలివుంది.

సృష్టికర్త ఆందోళన పడి లిప్తపాటు ఆలోచించాడు. వెంటనే కార్యరంగంలోకి దిగాడు. యమధర్మరాజుకు కబురు పెట్టాడు. అప్పటి వరకూ యమధర్మరాజు అంటే ఎవరికీ తెలియదు. యముడు రాగానే సృష్టికర్త ఇలా అన్నాడు. "నిన్ను నేను మృత్యుదేవతగా నియమిస్తున్నాను. చంపడం నీ వృత్తి, వయస్సుతో నిమిత్తం లేకుండా నీకు ఇష్టం వచ్చిన వారిని చంపుతూ వెళ్ళు. భూమిమీద జననం సంభవించడానికి చోటు ఉండేట్లు చూడటం నీ విధి.

"నాకు సముచిత గౌవరం లభించింది దేవా!" అని యముడు ఆనందంతో అన్నాడు. " అయితే ఏ కారణం చేత నేను మనుష్యుల్ని చంపాలి? అని యముడు సృష్టికర్తను ప్రశ్నించాడు.

సృష్టికర్త చిరునవ్వు నవ్వి, విను!నేను ఈ సృష్టికి కర్తను. నువ్వు విధ్వంశకుడివి. మనం చేసే పనులకు కారణాలు అవసరం లేదు. నీబాధ్యతలు ఎలా నెరవేర్చాలో నన్ను అడుగకు. నీ అంతట నువ్వే నిర్ణయించుకో.

యముడు సృష్టికర్తకు నమస్కరించి కార్యోన్ముఖుడయ్యాడు. అయితే తన బాధ్యతలను ఎలా నిర్వర్తించాలో తెలియక యముడు మధన పడసాగాడు.

41. సృష్టికర్త నిర్ఘాంతపోయాడెందుకనగా ?

1. ప్రపంచం వ్యాధులతో సతమతవుతోంది.
2. ప్రపంచం పేదరికంతో కునారిల్లుతోంది.
3. మానవాళి తమను సృష్టించినవాణ్ణి విస్మరించారు.
4. భూతలం మొత్తం కిక్కిరిసిపోయి వుంది.

42. సృష్టికర్త చాలాకాలం ప్రపంచాన్ని పట్టించుకోలేదు. కారణం?

1. తాను సృష్టించిన జగత్తును సృష్టికర్త విస్మరించాడు.
2. భూగోళాన్ని సందర్శించే సమయం లేక
3. మానవాళి విషయంలో అసంతృప్తి వల్ల
4. వీటిలో ఏదీ నిజం కాదు.

43. సృష్టికర్త యముడు కోసం కబురు చేశాడు.

1. భూతలం పై కొత్త వారి కోసం చోటు సృష్టిస్తాడని
2. భూమి పై జననాల చేటు తగ్గించగలడని
3. యముడు నిర్ధయుడు, అమానుష స్వభావం గలవాడు కాబట్టి
4. వీటిలో ఏదీ కాదు

44. సృష్టికర్త మృత్యు దేవతను ఎందుకు సృష్టించాడంటే ?

1. విచక్షణ ప్రయోగించి మానవుల్ని చంపేందుకు.
2. బతకడానికి హక్కు లేని వాళ్ళను గుర్తించేందుకు.
3. మరణాలను ఆపేందుకు.
4. వీటిలో ఏదీ కాదు.

45. యముడి బాధ్యత ఏమిటంటే ?

1. భూమి మొత్తాన్ని ఖాళీ చేయడం.
2. జీవించడానికి అనువయినదిగా భూమిని మార్చేందుకు
3. భూమి మనుషులతో కిక్కిరిసి పోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం
4. భూమిపై ఎక్కడ ఖాళీ ఉందో చూసి సృష్టికర్తకు తెలిపేందుకు

46. యముడిని మృత్యుదేవతగా ఎందుకు భావిస్తున్నామంటే ?

1. మనుషుల్ని చంపే వృత్తిని అంగీకరించినందుకు
2. మనుషుల్ని చంపడం మొదలు పెట్టాడు కాబట్టి
3. తను బాధ్యతలను తెలుసుకున్నాడు కాబట్టి
4. ఇవేవికావు.

47. యముడు ?

1. విధ్వంసకుడు 2. సృష్టికర్త
3. పరిరక్షకుడు 4. ఇవేవికావు.

48. యముడికి సృష్టికర్త ఇచ్చిన సలహా ?

1. మనుషుల ప్రాణాలు విచక్షణ లేకుండా హరించమని
2. అతని విచక్షణ ఉపయోగించి మనుషుల్ని చంపమని
3. అడ్డు వచ్చి వారందరనీ నిర్దాక్షిణ్యంగా చంపమని
4. వృద్ధాప్యంలోకి అడుగిడిన వారందరినీ చంపమని

49. "తీవ్రంగా" కు వ్యతిరేకపదం ?

1. ప్రఖ్యాతంగా 2. ఉద్వేగంగా
3. నిర్లక్ష్యంగా 4. తేలికగా

50. కాకతాళీయంగా అనే పదానికి అర్థం ?

1. అనుకోకుండా 2. వీలవ్వడం
3. కావాలని 4. ఇవేవికావు.

**సూచన:** క్రింది ఇచ్చిన గద్యభాగమును చదివి ఆ తర్వాత 51 నుంచి 60 వరకు ప్రశ్నలకు జవాబులు గుర్తించండి .

వెనీస్ నగరం సిరిసంపదలతో తులతూగుతుంది, శక్తివంతమైంది. సమీపంలోనూ సుదూరంగానూ ఉండే పెక్కు దేశాలతో వెన్నిస్ నగరం సంబంధాలు నెరపుతుండటం వల్ల ధనసమృద్ధమైంది. వెన్నిస్ నగరంలో కొంతమంది నగర ప్రముఖులు, శ్రీమంతులు. వీరిలో ఆంటోనియో వర్తకుడు నిజాయితీపరుడు దయార్త హృదయుడు.

ఆంటినోకు బెసానియో అనే స్నేహితుడున్నాడు. బెసానియో యువకుడు. మంచి కుటుంబంలో జన్మించాడు. అయితే ఎల్లప్పుడూ డబ్బు అవసరంతో ఉండేవాడు. అతడు విలాసవంతంగా జీవితం గడుపుతుండుటకు ఇందుకు కారణం. బెసానియోను అభిమానించే ఆంటోనియో అప్పుడప్పుడు అతడికి కావలసిన ధనం ఇస్తుండేవాడు.

ఇదిలావుండగా, బెసానియో ఒక అందమైన ధనవంతురాలైన యువతితో ప్రేమలో పడ్డాడు. ఆ సౌదర్యవతి పేరు పోర్సియా. వెనీస్ నగరంకు వెలుపల ఉన్న బెల్మంట్లో ఉండేది. పోర్సియా బెసానియోపట్ల కొంత ఆసక్తి చూపింది. ఇదే అదనుగా బెసానియో ఆమెను గెలవాలనుకున్నాడు. ఆమెను ప్రసన్నురాలిని చేసుకునేందుకు ఆమె ఉండే ప్రాంతాన్ని ఖరీదైన దుస్తులు, సపరివారంగా సందర్శించాలనుకున్నాడు. అయితే చేతిలో చిల్లిగవ్వలేని బెసానియో తన స్నేహితుడు అంటోనియోను మూడువేల దుకాట్స్ అప్పుగా ఇవ్వవలసిందిగా కోరాడు..

51. నిజాయితీ (Honesty) అనగా .

1. ముక్కుసూటితనం 2. దయార్థత
3. సమంజసమైన 4. నిస్వార్థమైన

52. దయార్థ హృదయం అనగా ?

1. సమర్థుడు 2. నిజాయితీ పరుడు
3. జాలి గలవాడు 4. కర్కోటకుడు.

53. వెనీస్ నగరం సిరిసంపదలతో విలస్లిడానికి కారణం ?

1. వ్యవసాయం 2. వర్తకం
3. పౌరుల నిజాయితీ 4. పరిశ్రమలు

54. ఆంటోనియో ఒక ?

1. వెనీస్ సగరంలో ధనవంతులైన వ్యాపారి.
2. వెనీస్ పలువురు ధనవంతులైన వ్యాపారుల్లో ఒకరు.
3. నిజాయితీ పరుడు,దయార్థ హృదయుడు అయితే ధనవంతుడు కాదు.
4. ధనవంతుడు, శక్తి వంతుడు.

55. బెసానియో ఎప్పుడూ డబ్బు అవసరంలో ఉండేవాడు ఎందుకంటే

1. నిరుపేద కుటుంబానికి చెందినవాడు.
2. విలాసవంతమైన జీవితం గడపడానికి అలవాటు పడ్డాడు.
3. దుర్వ్యసనాలకు అలవాటు పడ్డాడు.
4. పెద్ద కుటుంబాన్ని అతడే ఆదుకోవాలి.

56. ఆంటోనియో అతనికి అప్పు ఇచ్చేవాడు ?

1. ఒకసారి 2. రెండుసార్లు
3. కొంద ఆసక్తి 4. ఎన్నోసార్లు

57. పోర్సియాకు బెసానియో అంటే ....

1. అమిత ప్రేమ 2. కొంత సానుభూతి
3. కొంత ఆసక్తి 4. ఇవేవీ కావు

58. బెసానియో తనకు మూడువేల దుకాట్స్ ఇవ్వవలసిందిగా ఆంటోనియో ఎందుకు కోరాడంటే ....

1. విలాసవంతంగా గడిపేందుకు
2. పోర్సియా ఉన్న ప్రాతానికి సపరివారంగా వెళ్ళేందుకు
3. పోర్సియాతో వివాహానికి
4. పోర్సియాకు బహుమతిగా ఇచ్చేందుకు.

59. ఆంటోనియా, బెసానియో ...

1. ఆప్తమిత్రులు 2. బంధువులు
3. సహచరులు 4. ఇవేవీ కావు.

60. బెసానియో......... ?

1. పోర్సియాను గెలుచుకోవాలనుకున్నాడు.
2. ఆమె మనసు గెలుచుకోగలన్న ధీమాతో ఉన్నాడు.
3. పోర్సియా ప్రేమకోసం పరితపించాడు.
4. పోర్సియా ఎలా వ్యవహరిస్తుందో ఊహించలేకపోయాడు.

**సూచన: 61 నుండి 80 వరకు గల ప్రశ్నలలోని నాలుగు వాక్యాలను సమన్వయం చేస్తూ తిరిగి రాస్తే అర్ధవంతమవుతుంది. ఈ విధంగా తిరిగి ఎలా పేరిస్తే అర్ధవంతమవుతుందో 1,2,3,4 జవాబుగా గుర్తించండి.**

61. 1) ఈ పర్వతాన్ని ఆక్రోపాలిస్ అంటారు.
2) ఏథెన్స్ నగరంలో చదునైన పై భాగం గల రాలు పర్వతం.
3) ఆ పర్వతం చుట్టూ నగరం వ్యాపించి ఉంటుంది.
4) ఆక్రోపాలిస్ పై భాగాన ఒక అందమైన దేవాలయం నిర్మితమై ఉంది.

1. 4,1,2,3 2. 1,2,3,4 3. 3,1,2,4 4. 2,1,3,4

62. 1) పర్వతాల పైన మేం ప్రయాణించాం.
2) ఆ మర్నాడు మేం మళ్ళీ బయల్దేరాం.
3) మేమొక అందమైన, పెద్దదైన ద్వీపాన్ని చేరాం.
4) ఆ సురక్షిత ప్రాంతంలో మేం రాత్రి గడిపాం.

1. 4,3,1,2 2. 4,2,1,3 3. 3,2,1,4 4. 1,3,2,4

63. 1) మగవారికి తీసిపోదు.
2) ఆమెకు సరియైన విద్య అందించగలిగితే
3) స్త్రీ శక్తి అద్వితీయం
4) ఎటువంటి విజయాలనైన సాధించగలదు.

1. 3,2,1,4 2. 4,1,2,3 3. 2,1,3,4 4. 1,3,2,4

64. 1) ఆమె తండ్రి హేమ్లెట్ హఠాత్తుగా, అనుమానాస్పద స్థితిలో మరణించాడు.
2) డెన్మర్క్ రాజు హేమ్లెట్ సాహసి, విజ్ఞానవంతుడైన యువకుడు.
3) అతడు అత్యంత విచారకర సంఘటనను ఎదుర్కొన్నాడు.
4) క్రీడలు ఇతర వ్యాపకాలంటే అతనికి తగని మక్కువ.

1. 2,3,1,4 2. 2,1,3,4 3. 4,1,2,3 4. 2,4,3,1

65. 1) అయితే ఈ స్టేషన్‌లో అగగానే ప్రతి ఒక్కరూ దిగిపోవాలి.
2) మనం వాళ్ళతో మాట్లాడతాం. ఆహారాన్ని పంచుకుంటాం. ఆనందాన్ని దు:ఖాన్ని పంచుకుంటాం.
3) జీవితం రైలు ప్రయాణం లాంటిది.
4) ప్రయాణ సమయంలో మనం అనేక రకాల వ్యక్తులను కలుస్తాం.

1. 3,2,4,1 2. 3,4,2,1
3. 4,2,3,1 4. 4,1,3,2

66. 1) ఆమె పళ్ళను వరుసనే లెక్కించి ఉండాల్సింది.
2) మగవారికంటే స్త్రీలకు తక్కువ పళ్ళు ఉంటాయని ఆరిస్టాటిల్ భావించాడు.
3) ఆ విధంగా ఆయన తన తప్పును నివారించగలిగేవాడు.
4) ఆయన భార్యను పిలిచి కొద్ది సేపు ఆమె నోరు తెరచి ఉండమని అడిగి ఉండాల్సింది.

1. 2,4,1,3 2. 4,3,2,1 3. 3,2,4,1 4. 1,3,2,4

67. 1) అది సహజసిద్ధంగా అలవడే శక్తి, స్ఫూర్తి
2) కవులు తమ సొంత పద్యాలను సరిగ్గా వివరించలేరు.
3) సోక్రటీస్ కవులను ఈ విషయంలో పరిశీలించాడు.
4) కవులు అలవోకగా కవిత్వం రాయగలిగేది వారి ప్రతిభ వల్ల కాదు.

1. 2,1,3,4 2. 4,1,2,3 3. 3,2,4,1 4. 1,3,2,4

68. 1) చివరకు వారిలో ఒక గ్రూప్ అతనిని చంపాలని నిర్ణయించుకుంది.
2) సీజర్ రోజురోజుకి బలపడుతున్నాడు.
3) అతడంటే చాలామందికి అసూయ ఏర్పడింది.
4) ఒకరోజు సీజర్‌ను వారంతాకలసి రాత్రిలో పొడిచి వేశారు.

1. 4,1,2,3 2. 3,2,1,4 3. 2,1,4,3 4. 2,3,1,4

69. 1) అనుభవాలకు ఒక ముగింపు అంటూ లేదు.
2) విజ్ఞానార్జన సముద్రం వంటిది.
3) మనం నిరంతరం చదువుతుండాలి.
4) స్వప్నాలు విలువైనవి. అయితే స్వప్నాలను వాస్తవంగా చూడలేం. పుస్తకాల్లో మాత్రమే ఇవి సాధ్యమనిపిస్తోంది.

1. 2,3,1,4 2. 4,1,3,2 3. 3,21,4 4. 2,3,1,4

70. 1) అతను చనిపోనున్నాడని అతనికి తెలుసు
2) అయితే వారు సోమరులు, పొలంపనిలో అతనికి సహాయం చేయలేదు.
3) ఒక రైతుకు చాలామంది కొడుకులున్నారు.
4) ఆ రైతు వ్యాధి బారిన పడ్డాడు.

1. 1,3,4,2 2. 1,2,3,4 3. 4,2,1,3 4. 3,2,4,1

71. 1) దీనిలో నాలుగు భాగాలుంటాయి.
2) పళ్ళలో ఇది మహారాణి వంటిది.
3) ఇది చెట్లకు కాస్తుంది.
4) మామిడి ఒక మంచి పండు.

1. 4,2,3,1 2. 3,2,1,4
3. 1,2,3,4 4. 4,3,2,1

72. 1) ఆకాశం సాధారణంగా నీలంగా ఉంటుంది.

2) రాత్రిపూట కొంత నలుపురంగు సంతరించుకుంటుంది.

3) సూర్యకాంతిలో నక్షత్రాలు అదృశ్యమవుతాయి.

4) చంద్రుని సరసన తారలు ప్రకాశిస్తాయి.

1. 1,4,3,2 2. 4,2,3,1

3. 3,4,2,1 4. 1,2,4,3

73. 1) అతడు గ్లాసును ఒక గుడ్డతో పట్టుకోవాల్సి వచ్చింది.

2) రోడ్డు పక్కన అతడు ఒక టీ దుకాణంలో కూర్చున్నాడు.

3) గ్లాసు బాగా వేడిగా ఉంది.

4) ఆ గ్లాసుతో అతడు టీ తాగుతున్నాడు.

1. 4,3,2,1 2. 2,4,3,1 3. 1,2,3,4 4. 3,2,1,4

74. 1) ఒకప్పుడు ఒక రజక స్త్రీ ఒక గ్రామంలో నివసించేది.

2) వారు మురికి పట్టిన దుస్తులను నది ఒడ్డుకు తీసుకు వెళ్ళి శుభ్రం చేసి తిరిగి ఇళ్ళకు చేర్చేవారు.

3) ఆమె 20 ఏళ్ళ కొడుకు ఆమెకు ఎంతో సహాయం చేసేవాడు

4) ఆమె భర్త మరణానంతరం బట్టలు ఉతికే వృత్తిని ఆమె స్వీకరించింది.

1. 4,1,3,2 2. 1,4,3,2 3. 1,2,4,3 4. 1,4,2,3

75. 1) మానవుడు కనుగొన్నవాటన్నింటిలో భాషలు ముఖ్యమయినవి

2) మనుషులు ఎంతదూరంలో ఉన్నా రాత ద్వారా ఒకరినొకరు సన్నిహితం కాగలుగుతున్నారు.

3) చేతి రాతను కనుగొనడం ఆ తర్వాత ప్రధనమైంది.

4) మేధావుల రాతప్రతులను నిక్షిప్తం చేసుకున్న లైబ్రరీలు విజ్ఞానగనులు.

1. 1,2,4,3 2. 1,3,2,4 3. 4,2,1,3 4. 2,1,3,4

76. 1) సోపానంలో పై స్థాయి నాకు ఎంతో సుందరంగా కన్పించేది.

2) నేను ఎప్పుడైనా అక్కడకు చేరుకోగలనా ?

3) యువకులుగా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంగా ఉంటారు.

4) నేనేమో సోపానం చివరి మెట్టువద్ద ఉండేవాడిని.

1. 1,2,4,3 2. 3,4,1,2 3. 4,3,2,1 4. 3,2,1,4

77. 1) అడవిలోని విడిది గృహం నుంచి నేను దానిని చూసేను

2) తుఫాను అత్యంత భయంకరంగా ఉంది.

3) వాన ఉధృతంగా ఉండి ముందు ఏదీ కానరావటం లేదు.

4) వాన రానురాను పెరిగి పెనుగాలులు ప్రారంభమయ్యాయి

1. 4,2,1,3 2. 2,3,1,4

3. 3,1,2,4 4. 1,2,3,4

78. 1) అతడు బయటకు వచ్చి నెమ్మదిగా గుర్రపు బగ్గీలో ఎక్కాడు.

2) ఆకాశం, మేఘావృతమై ఉంది. వాతావరణం చల్లగా ప్రశాంతంగా ఉన్నది.

3) మధ్యాహ్నం వేళకి వాన శాంతించింది.

4) ఆ చిన్నబాలుడు ఇక ఇంటిలో ఉండలేకపోయాడు.

1. 3,2,4,1 2. 2,4,1,3 3. 1,3,2,4 4. 4,3,2,1

79. 1) బస్సు ప్రయాణం ఎల్లప్పుడు సురక్షితం కాదు.

2) రాత్రి వేళల్లో ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తుంటాయి.

3) తుఫాను వంటి హెచ్చరికలుంటే ఏ ప్రయాణమూ శ్రేయస్కరం కాదు.

4) బస్సు ప్రయాణంపై నాకు కొన్ని ధృడాభిప్రాయాలున్నాయి.

1. 4,1,2,3 2. 3,2,4,1 3. 4,3,2,1 4. 1,2,3,4

80. 1) జీవితం రానురాను బోర్‌గా తోస్తోంది.

2) భూమికి బతుకు దుర్భరంగా పరిణమించింది. ఎటువంటి తోడులేనందువల్ల.

3) చివరికి సృష్టికర్తను తనకొక తోడు కావాలని అడగాలనుకుంది.

4) ఆమె అవిశ్రాంతిగా ఫీలయింది, అసహనం చెందింది.

1. 2,1,4,3 2. 1,3,2,4 3. 2,3,1,4 4. 2,1,3,4

**సూచన:– 81 నుంది 100 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.**

81. వీటి కనిష్ఠ విలువ ఎంత ? $\sqrt{192} - \sqrt{48/4} - \sqrt{75}$

1. $\sqrt{3}$ 2. $2\sqrt{3}$ 3. $\sqrt{5}$ 4. $\sqrt{2}$

82. ఈ క్రమంలో వచ్చు ఐదవ సంఖ్య ఏది ?

1/3, 1/9, 1/27, .....

1. 1/81 2. 1/729 3. 1/243 4. 1/ 108

83. ఒక సంఖ్య దాని యొక్క స్క్వేర్ విలువ 6. ఆ సంఖ్య ఏది

1. 4 2. 2 3. 1/3 4. 1/2

84. A,B అను రెండు నదుల మొత్తం పొడవు 650కి.మీ., B పొడవు A కన్నా 250 కి.మీ. తక్కువ A పొడవు ఎంత ?

1. 450 2. 300 3. 550 4. 350

85. $\left(\frac{\sqrt{5}}{3}\right)^2 + 2x = 41/9$ అయిన 'x' విలువ ఎంత ?

1. 2 2. 3 3. 9 4. 5

86. పదకొండు సంఖ్యల సరాసరి 23. ఒక్కో సంఖ్యకు 5 కూడిక చేసిన వాటి సరాసరి ఎంత?

1. 25 2. 28 3. 22 4. 24

87. x–1/2 + x + 5/3 – 1/2 = 13 /2 అయిన x = ?

1. 7 2. 4 3. 5 4. 2

88. 1+2+3+4+5+......+ 49 విలువ ఎంత?

1. 98  2. 1225  3. 980  4. 600

89. 4  10  22

9  20  42

19  40  ? ఈ అంకెల్లో మిస్ అయిన సంఖ్య ఏది?

1. 84  2. 82  3. 68  4. 59

90. ఒకతను ఖరీదు చేసిన 600 గ్రుడ్లలో 20 చెడిపోయినవి. చెడిపోయిన గ్రుడ్ల శాతం ఎంత ?

1. 3  2. 10/3  3. 8/3  4. 2

91. ఒక తరగతిలోని మొత్తం 30 విద్యార్థులో 20 మంది ఈదగలరు 14 మంది చెస్ ఆడగలరు, నలుగురు రెండూ చేయలేరు. ఈదడం, చెస్ ఆడడం రెండూ చేయగల విద్యార్థుల సంఖ్య ఎంత?

1. 15  2. 10  3. 5  4. 8

92. $\dfrac{4\frac{1}{2}}{3\frac{3}{4}-2\frac{5}{8}}+1\frac{1}{3}+1$ విలువ ఎంత?

1. 4  2. 5  3. 3  4. 1

93. $\dfrac{8+\sqrt{5}}{8-\sqrt{5}}$ విలువ ఎంత?

1. $\dfrac{69-16\sqrt{5}}{59}$  2. $\dfrac{69-\sqrt{5}}{59}$

3. $\dfrac{69-16\sqrt{5}}{59}$  4. $\dfrac{69+16\sqrt{5}}{59}$

94. నలుగురు వ్యక్తులు హోటల్‌కు వెళ్ళారు. అందులోని ముగ్గురు టిఫిన్ కోరకు ఒక్కొక్కరు రూ. 4/– ఖర్చు చేశారు. ముగ్గురు చేసిన దాని మొత్తం సగటుకు అదనంగా 3 రూపాయలను 4 వ వ్యక్తి ఖర్చు చేశాడు. వాళ్ళు ఖర్చు చేసిన మొత్తం రూపాయలు ఎంత ?

1. 20  2. 30  3. 25  4. 19

95. 200: × = 46:92 అయిన 'x' విలువ ఎంత ?

1. 400  2. 100

3. 200  4. 500

96. ఒక క్యాంప్‌లో 1600 మందికి 60 రోజులు పాటు వసతి కల్పించవచ్చు. కొని కేవలం 1200 మంది మాత్రమే క్యాంప్‌కు హాజరయ్యారు. వాళ్ళకి ఎన్ని రోజులు కల్పించవచ్చు ?

1. 80 రోజులు 2. 50రోజులు 3. 40రోజులు 4. 100రోజులు

97. A,B,C ఒక పనిని వరుసగా 15,6,10 రోజుల్లో పూర్తి చేయగలరు. అంతకు రెట్టింపు పనిని ముగ్గురు కలిసి ఎన్ని రోజుల్లో పూర్తి చేయగలరు?

1. 3  2. 6  3. 12  4. 10

98. ఒక సంఖ్య యొక్క 75శాతాన్ని 75కు కలపడం వల్ల ఆ సంఖ్యలో ఎటువంటి మార్పు ఉండదు. ఆ సంఖ్య ఏది?

1. 100  2. 150

3. 300  4. 200

99. ఒక చదరము యొక్క చుట్టుకొలత 84. దాని వైశాల్యం ఎంత?

1. 444 చ.మీటర్లు  2. 441 చ.మీటర్లు

3. 300 చ.మీటర్లు  4. 200 చ.మీటర్లు

100. 100 రూపాయల అసలుకు 6 శాతం వడ్డీ రూ. 12 అయిన కాల వ్యవధి ఎంత ?

1. 24 నెలలు  2. 18నెలలు

3. 12నెలలు  4. 6 నెలలు

## జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1.2 | 2.3 | 3.4 | 4.3 | 5.2 | 6.1 | 7.2 | 8.3 | 9.4 | 10.3 |
| 11.3 | 12.2 | 13.4 | 14.1 | 15.2 | 16.3 | 17.2 | 18.3 | 19.4 | 20.3 |
| 21.3 | 22.1 | 23.2 | 24.1 | 25.1 | 26.4 | 27.1 | 28.2 | 29.1 | 30.2 |
| 31.1 | 32.4 | 33.4 | 34.2 | 35.3 | 36.3 | 37.2 | 38.4 | 39.4 | 40.1 |
| 41.4 | 42.1 | 43.4 | 44.1 | 45.3 | 46.1 | 47.1 | 48.2 | 49.3 | 50.1 |
| 51.1 | 52.3 | 53.2 | 54.2 | 55.2 | 56.4 | 57.3 | 58.2 | 59.1 | 60.1 |
| 61.4 | 62.2 | 63.1 | 64.4 | 65.2 | 66.1 | 67.2 | 68.4 | 69.4 | 70.4 |
| 71.1 | 72.4 | 73.2 | 74.2 | 75.2 | 76.2 | 77.4 | 78.1 | 79.1 | 80.1 |
| 81.2 | 82.3 | 83.2 | 84.1 | 85.1 | 86.2 | 87.2 | 88.2 | 89.2 | 90.2 |
| 91.3 | 92.1 | 93.4 | 94.4 | 95.1 | 96.1 | 97.2 | 98.3 | 99.2 | 100.1 |